క్లుప్తంగా

నివేదిక కోరిన కలెక్టర్

సాక్షి ఎఫెక్ట్..

రామారెడ్డి: మండల కేంద్రానికి 108 వాహనం కేటాయించే విషయమై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారుల నుంచి నివేదిక కోరారు. 7న సాక్షి దిన పత్రికలో '108కు ఫోన్ చేస్తే రాదంతే' శీర్షికన ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించి అధికారులను నివేదిక కోరారు. త్వరలోనే జిల్లాకు రానున్న 108 వాహనాల్లో ఒకటి రామారెడ్డికి కేటాయిస్తామని అధికారులు కలెక్టర్‌కు పంపిన నివేదికలో పేర్కొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



బీబీపేట: మండలంలోని జనగామలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి భూమి పూజ చేశారు. మార్కండేయ, రేణుక ఎల్లమ్మ ఆలయాల ప్రహరీ నిర్మాణం, మడెల్లయ్య దేవాలయ మరమ్మత్తు పనులకు భూమి పూజ చేశారు.

కల్వర్టు పనుల పరిశీలన

బిచ్కుంద: మండలంలోని రాజుల్లా రుషెగాం గ్రామాలకు వెళ్లే రోడ్డులో నిర్మిస్తున్న కల్వర్టు పనులను ఆదివారం ఎంపీపీ అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు గ్రామలకు వెళ్లాడానికి రోడ్డు వసతి ఉన్నప్పటికి కల్వర్టు లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడేవారు. ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీసుకెళ్లగా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. కల్వర్టు నిర్మాణంతో వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావు రైతులు పండించిన ధాన్యం రవాణా చేసుకోవచ్చని అన్నారు. నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌ను సూచించారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

రాజంపేట: మండల గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆముద సౌమ్యనాగరాజు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సంఘ పెద్దలు గుర్రాల రవికుమార్, కుంట నర్సింలు, బక్కి దుర్గయ్య, చలిమెడ చంద్రం, బక్కి సతీష్ పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ పథకం

బాన్సువాడ రూరల్: అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న అపన్నుల పాలిట సీఎం రిలీఫ్‌ఫండ్ ఆపన్నహస్తంగా నిలుస్తోందని కోనాపూర్ సర్పంచ్ వెంకట రమణారావు అన్నారు. కోనాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన ఎంపీటీసీ హన్మాండ్లు, ఉప సర్పంచ్ సాయిలుతో కలిసి పంపిణీ చేశారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం



భిక్కనూరు: దోమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భిక్కనూరుకు చెందిన బల్యాల సుదర్శన్‌ను నియమించారు. ఆదివారం ఆయనకు మాజీ మంత్రి షబ్బీర్ అలీ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి లింబాద్రి, ఐటీ విభాగం జిల్లా కన్వీనర్ చిట్టెడి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదకర ప్రయాణం



నాగిరెడ్డిపేట: ఖరీఫ్ పంటలసాగులో భాగంగా వరినాట్లు జోరందుకోవడంతో వ్యవసాయ కూలీలు గ్రామాలకు వెళ్లేందుకు కూలీలు ప్రమాదకర పరిస్థితులలో ప్రయాణం చేస్తున్నారు. మహిళాకూలీలు వారి వారి గ్రామాల నుండి ప్రత్యేకంగా ఆటోలను కిరాయికి మాట్లాడుకొని ఇతర గ్రామాలకు వెళ్లి వ్యవసాయ పనులు చేపడుతున్నారు. క్రమంలో ఆటోలలో పరిమితికిమించి సుమారు 30మందికిపైగా కూలీలు కిక్కిరిసి ఆటోలలో ప్రమాదకర పరిస్థితులలో ప్రయాణం చేస్తున్నారు. పోలీసులు ఎంతగా అవగాహనా కల్పించినా ఆటోవాలాలలో మార్పురావడం లేదు. ఒక ఆటోలో సుమారు 30కిపైగా కూలీలు ప్రయాణం చేయడం వల్ల జరగరానిదేదైనా జరిగితే చాలా కుటుంబాలకు తీరని నష్టం జరగనుంది.

సంస్కృతికి ప్రతిరూపం బోనాలు

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- జిల్లాలో వైభవోపేతంగా గ్రామ దేవతలకు బోనాల సమర్పణ



తిమ్మాపూర్‌లో..



దోమకొండలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

భిక్కనూరు/సాక్షి నెట్‌వర్క్: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం బోనాల పండుగ అని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. ఆదివారం మండలంలోని బస్వా పూర్ గ్రామంలో నిర్వహించిన బోనాల పండగలో ఆయన పాల్గొని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భిక్కనూరుతో పాటు బస్వాపూర్, కంచర్ల, తిప్పాపూర్‌లో గ్రామ దేవతలైన పోచమ్మ, ముత్యాలమ్మ, ఊరడమ్మ, నల్ల పోచ మ్మ, మల్లన్న, మహంకాళమ్మ, భూలక్ష్మమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. బస్వాపూర్‌లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సతీమణి రాణి బోన మెత్తుకుని మహంకాళి అమ్మవారికి సమర్పించారు. అదేవిధంగా నిజాంసాగర్, జుక్కల్ మండలాల్లో, కామారెడ్డి పట్టణంలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బీర్కూలో గాండ్ల సంఘం ఆధ్వర్యంలో పస్క రాజుల పండుగ నిర్వహించారు.



జుక్కల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో..



దేవునిపల్లిలో..



కామారెడ్డిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో..



బస్వాపూర్ మహంకాళి ఆలయంలో గంప గోవర్ధన్



బస్వాపూర్‌లో బోనం ఎత్తుకున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సతీమణి రాణి



దోమకొండలో పోతురాజు విన్యాసాలు

భవన నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గంప గోవర్ధన్

దోమకొండ: మండలంలోని లింగుపల్లిలో మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి ఆదివారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ భూమిపూజ చేశారు. కుల సంఘాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముజిబుద్దీన్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, సర్పంచ్ పోగుల సాయిలు, ఉపసర్పంచ్ సిద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన వారితో షబ్బీర్ అలీ

భిక్కనూరు: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం భిక్కనూరుకు చెందిన పలువురితో పాటు నీల సంఘం సభ్యులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, మండల అధ్యక్షుడు బీంరెడ్డి, నాయకులుసిద్దగౌడ్, ధయాకర్‌రెడ్డి, మద్దురి రవి పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న అంజయ్య

మద్నూర్: మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయుతనివ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్య కోరారు. మద్నూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏటా రూ. 5 వేల కోట్లు కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని కోరారు. మద్నూర్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు విజయ్‌పై అక్రమంగా కేసు నమోదు చేసి సంఘాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి విజయ్‌కు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంఘానికి చెడ్డపేరు తేవద్దు

మద్నూర్ మండల మున్నూరుకాపు సంఘానికి చెడ్డపేరు తెచ్చే విధంగా సంఘ సభ్యులు ఎవరూ వ్యవహరించొద్దని మున్నూరుకాపు సంఘ పెద్దలు సాయిలు, సాయన్న, గోపాల్, నాగేశ్, జుకంటి హన్మండ్లు, బాల్‌కిషన్, తుకారం, రవి కోరారు. స్థానిక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు సంఘాన్ని వ్యక్తిగత విషయాలకు వాడుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500కు సిలిండర్



కార్యకర్తకు నగదు బహుమతి అందజేస్తున్న నిజామాబాద్ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ అంబర్‌సింగ్

బాన్సువాడ రూరల్: కాంగ్రెస్ అగ్రతనేలు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిజామాబాద్ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ అంబర్‌సింగ్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో క్రియాశీలకంగా వ్యవహరించిన ఐదుగురికి రూ.5 వేల చొప్పున బహుమతి అందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణాల మాఫీ, సిలిండర్ రూ.500, వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.4 వేల పింఛన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం



చిన్న దేవిసింగ్ తండా డ్రెయినేజీలో ముందుకు కదలని మురుగునీరు

పెద్దకొడప్‌గల్/బాన్సువాడ రూరల్: పెద్దకొడప్‌గల్ మండలంలో చిన్న దేవిసింగ్ తండాలో డ్రెయినేజీలు చెత్తతో నిండిపోవడంతో మురికినీరు రోడ్డుపైకి వస్తున్నాయి. మరికొన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉన్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. బాన్సువాడ మండలంలోని జక్కల్ దానితండాలో డ్రెయినేజీలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాటల పోటీలు



కామారెడ్డి టౌన్: పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవాంబ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కామారెడ్డిలో పాటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో 120 మంది పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం పట్టణ కార్యదర్శి మొగిలిపల్లి భూమేష్, కోశాధికారి రాజేందర్, ప్రతినిదులు శ్రీనివాస్, యాద అంజన్న, కస్తూరి నరహరి, విఠల్, పార్శి రాజేందర్, సుదర్శన్, ఎల్లంకి సుదర్శన్ పాల్గొన్నారు.

కమిటీ ఏర్పాటు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి వ్యర్థాలు విడుదల కాకుండా నివారించేందుకు వీలుగా ఆరు గ్రామాల ప్రజలు కమిటీని ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కరించాలని 76 రోజులుగా సమ్మె చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు.

బీఎల్‌పీలో పలువురి చేరిక



బీబీపేట: బహుజన లెఫ్ట్ పార్టీ నాయకుడు సిద్దరాంలు అధ్వర్యంలో ఆదివారం బీబీపేట, దోమకొండ మండలాలకు చెందిన పలువురు సభ్యులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఎల్‌పీ నాయకులు రాజశేఖర్, స్వామి, నాంపల్లి రాంలు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే అభివృద్ధి

సదాశివనగర్: టీడీపీ హయాంలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేశ్ అన్నారు. ఆదివారం ఆయన సదాశివనగర్‌లో ఇంటింట టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జూకంటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించండి

రుద్రూర్: ప్రభుత్వ వసతి గృహాల్లో కనీస వసతులు కరువై విద్యార్థులు అవస్థలు పడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్లను ఆదివారం వారు పరిశీలించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.. బీసీ హాస్టల్‌లో టాయిలెట్స్ తలుపులు సరిగా లేవని, ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులకు దుప్పట్లు ఇంకా రాలేదన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రానందున వాటర్ ట్యాంక్ నీటిని వాడుతున్నారని తెలిపారు. హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనట్టయితే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు నల్ల గంగాధర్, నీలి దత్తు, హన్మాండ్లు, రవి, రాములు ఉన్నారు.

సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

సదాశివనగర్: మండలంలోని తుక్కోజివాడి గ్రామం సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమాఖ్య అధ్యక్షురాలిగా కవిత, ఉపాధ్యక్షురాలిగా రాజమణి, కార్యదర్శిగా రజిత, సహాయ కార్యదర్శిగా రాధ, కోశాధికారిగా గంగమణి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ కడతల రాజమణి, ఎంపీటీసీ జయశ్రీ, సీసీ రాములు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కిట్ల పంపిణీ

కామారెడ్డి రూరల్: మండలంలోని క్యాసంపల్లి తండాకు చెందిన యువకులకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు గంప శశాంక్ శారీరక దృఢత్వం, మానసకోల్లాసానికి, పోటీ పరీక్షలకై ఫిట్ గా ఉండేందుకు గాను తన వంతుగా క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. యువత పక్కదారి పట్టకుండా క్రీడల వైపు దృష్టి మళ్లించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మీరి, రాఘవపూర్ సర్పంచ్ సాగర్ గౌడ్, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న గంప శశాంక్

డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం



భిక్కనూరులో సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్మికులు

బీబీపేట: ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు రాజయ్య వెల్లడించారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిద్దరాంలు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: డిమాండ్ల సాధన కోసం కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి నాల్గవ రోజుకు చేరుకుంది. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండి శ్యామ్, ప్రతినిధులు పిల్లి సుదర్శన్, చిన్న భూషణం, సురేందర్, జానీ, రాంచంద్రం, నర్సవ్వ, పెంటవ్వ, సిద్ధరాములు పాల్గొన్నారు.



బీబీపేటలో..

సదాశివనగర్: ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిర్మన్‌పల్లి బాల్ నర్సు డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?

సదాశివనగర్: సదాశివనగర్ శివారు మల్లుపేట్ వాగు సమీపంలో ఓ రైతు పంట భూమిలో వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి పంట నష్టం జరుగుతోందని వెంటనే చర్యలు తీసుకోవాలని పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని రైతు నాయిని నడిపి గంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆయన కోరుతున్నాడు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



గౌడ కులానికి చెందిన విద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్: పదో తరగతి, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన గౌడ కులానికి చెందిన విద్యార్థులను ఆదివారం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు రామారావు గౌడ్ మాట్లాడుతూ కష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. సంఘం నాయకులు గద్వాల్ ఎంపీపీ చక్రవర్తి గౌడ్, బొంబోతుల లింగాగౌడ్, రంగోల్ల మురళి గౌడ్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, అనురాధ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వెండి ఆభరణాల వితరణ

భిక్కనూరు: మండల కేంద్రంలోని శ్రీసంతోషిమాత అమ్మవారికి వెండి ఆభరణములను ఆదివారం భిక్కనూరుకు చెందిన పబ్బ సాయినాథ్ కుటుంబ సభ్యులు వెండి కాసుల దండ, వడ్డాణం, ప్లేట్, రెండు మాణిక్యాలు, మూడు గిన్నెలను వితరణ చేశారు. కార్యక్రమంలో అర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు పబ్బ నాగరాజు, ప్రధాన కార్యదర్శి గంగెల్లి మధుసూధన్, కోశాధికారి కోడిప్యాక అంజనేయులు, ప్రతినిదులు చీకోటి నాగభూషణం, శనిశెట్టి శ్రీనివాస్,గంగెల్లి జగదీశ్వర్, కోందురి శ్రీనివాస్, బోందుగుల రవీందర్,గజవాడ రాజేందర్, శ్రీనివాస్, తాటికొండ క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

విరాళాలు..

భిక్కనూరు: భిక్కనూరు శ్రీసిద్దరామేశ్వరాలయం అభివృద్ధికి రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు చెందిన పబ్బ శ్వేత కుమార్ రూ. 11,116లను విరాళం ఇచ్చారు. అదేవిధంగా తిప్పాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వరాలయం అభివృద్ధికి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చంద్రయ్యగారి పద్మ, జనార్దన్‌రెడ్డిలు రూ. 21,116 విరాళంగా ఇచ్చారు.



సంతోషిమాత అమ్మవారికి వెండి ఆభరణాలను అందజేస్తున్న భక్తులు

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావం



బాన్సువాడ రూరల్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏబీవీపీ విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో హరికృష్ణ, సతీష్, నితిన్, సాయి తదితరులు పాల్గొన్నారు.